https://vijayamdaily.com

# విజయం

పేజీలు : 08

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శనివారం / మార్చి 18 / 2023

https://vijayamdaily.com





2లో...

అశ్వరావుపేట నియోజకవర్గంలో పట్టు సాధించేందుకు బి ఆర్ఎస్,కాంగ్రెస్, బిజెపి, పొంగులేటి వర్గం నాయకులు ఉధృతంగా పర్యటిస్తున్నారు. ఇప్పుడే అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయా! అన్నట్టుగా నేతలు పర్యటనలు సాగుతున్నాయి. శుభ కార్యాలు, ఆలయాలు, గ్రామాల్లో పూజా కార్యక్రమాలు, బాధితుల పరామర్శలు వంటి వాటితో నేతలు తీరికలేకుండా గడుపుతున్నారు. ఉదారంగా ఆర్థిక సాయం చేస్తున్నారు. ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు,తాటి వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ నిత్యం ప్రజలతో మమేకమవుతున్నారు. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా జోరుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

# నాయకుల పల్లె 'బాట'

- శుభ, అశుభ కార్యాలు, ఇతర కార్యక్రమాలకు ఉదారంగా సాయం..
- నిత్యం వివిధ చోట్ల వాలుతున్న వైనం..ప్రజలతో మమేకం
- ఇప్పుడే ఎన్నికలొచ్చాయా? అన్నట్టుగా ప్రజల్లోకి.. గ్రామాల్లో సందడి
- కొన్ని నెలలుగా పరిగిలో అన్ని పార్టీలదీ ఇదే తంతు
- నిత్యం నేతల తాకిడితో క్యాడర్లో జోష్..

## అసెంబ్లీ ఎన్నికల లక్ష్యంగా రోజువారి పర్యటనలు..

శివనాగిరెడ్డి, చంద్రుగొండ మార్చి 17 (విజయం న్యూస్):

అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గం లో వచ్చే ఎన్నికల్లో పోటీ చేయడం, గెలవడమే లక్ష్యంగా ప్రధాన రాజకీయ పార్టీల నేతలు ప్రజల్లోకి వెళ్తున్నారు.



రైతుల కష్టం 3లో...

# క'న్నీళ్ల'పాలు

- ఖమ్మం జిల్లాలో కురిసన వర్షం
- అకాల వర్షంతో తీవ్రంగా నష్టపోయిన రైతన్నలు
- మరో రెండు రోజుల పాటు వర్ష సూచిన

# కళ్లున్నాయా మీకు..

- మీకు కార్పొరేటర్లు టచ్ లో ఉన్నారా..? మీ వాళ్లే మాకు టచ్ లో ఉన్నారు
- అభివృద్ధి లేనిదే అవార్డులు వస్తున్నాయా..?
- అభివృద్ధి ఎప్పుడైనా చూశారా..? మీరు
- పొంగులేటి కార్యాలయంలో దళారులదే హవ్వా
- పొంగులేటి వర్గంపై మండిపడిన ఖమ్మం నగర మేయర్, కార్పోరేటర్లు

2లో...

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

అభివృద్ధి అంటే ఖమ్మం.. దేశంలో ఏ నగరంలో జరగని అభివృద్ధి ఖమ్మం నగరంలో జరుగుతోంది.. అందుకు సాక్ష్యం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న అవార్డులే.. అంతటి అద్భుతమైన అభివృద్ధి జరుగుతుంటే కొందరు నాయకులు ఖమ్మంలో అసలు అభివృద్ధే జరగడం లేదని ఆరోపించడం హాస్యస్పదమని, అసలు మీకు కండ్లు ఉన్నాయా..? లేదంటే కళ్లున్న కబోదుల్లా ప్రవర్తిస్తున్నారా..? అని పొంగులేటి వర్గీయులపై ఖమ్మం నగర మేయర్ పూనకొల్లు నీరజ, బీఆర్ఎస్ కార్పోరేటర్లు ద్వజమెత్తారు.



# నాయకుల 'పల్లె బాట'

**మొదటి పేజీ తరువాయి..**

ఎన్నికలకు 10 నెలల సమయమున్నా అశ్వరావుపేట నియోజకవర్గం లో మాత్రం ఇప్పుడే ఎన్నికలొచ్చాయా? అన్న ట్లుగా నాయకులు గ్రామాలను చుట్టుముట్టేస్తున్నారు. క్షేత్రస్థా యిల్లో బల సమపార్జనకు పర్యటిస్తున్నారు. దీంతో నాయకులు నిత్యం స్థానికంగా అందుబాటులో ఉంటున్నారు. శు భకార్యాలు, చావు, సందాలకు, క్రీడా పోటీలు, గుళ్లు గోపురాలు.. ఇలా ఏ కార్యక్రమానికి సమాచారం అందినా వాలిపోతున్నారు. నాయకుల విగ్రహ ప్రతిష్టాపనలు, అనారోగ్యం బారిన పడిన వారికి పరామర్శలు ఇలా అన్నింటా ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, పోటీ చేయాలనుకుంటున్న వారు ఇలా అందరూ జనం మధ్యలో కాలం గడుపుతున్నారు. యువతను ఆకట్టుకునేందుకు ఆటల పోటీల నిర్వహణ, స్పోర్ట్స్ కిట్ల అందజేత, యువత ఏమైనా వ్యాపారాలు పెట్టుకుంటే ప్రారంభోత్సవాలకు వెళ్లడం, యూత్ క్లబ్‌లకు చేయూత వంటి కార్యక్రమాల్లో నాయకులు తలమునకలవుతున్నారు. వివిధ సామాజిక కార్యక్రమాలకు సైతం స్థాయిని బట్టి రూ.5వేల నుంచి లక్ష వరకు సాయం చేస్తున్నారు. ఉదయం మొదలు రాత్రి వరకూ గ్రామాలను చుట్టుముట్టి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ వారికి చేతనైనంత సాయం చేస్తున్నారు. అధికారులతో పనులు చేయిస్తున్నారు. ప్రజలు కూడా వారిపట్ల సానుకూలంగానే వ్యవహరిస్తున్నారు.

**'సాయానికి నాయకుల పోటాపోటీ**

ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, జారేఆదినారాయణ 6 నెలల నుంచి



నియోజకవర్గానికే పరిమితమై ప్రజాసమస్యల పరిష్కారంపై ఫోకస్ పెట్టారు. ఒక్కసారి గెలిస్తే ఐదేళ్లు మనదే అనే పంథాలో కొద్దికాలం శ్రమిస్తే ఎన్నికల గండం గట్టెక్కొచ్చనే లక్ష్యంతో నిత్యం ప్రజల్లో గడుపుతున్నారు. ఒక్కో నాయకుడు రోజూ ఇరవై నుంచి ముప్పై వరకు వివిధ కార్యక్రమాలకు హాజరవుతున్నారు. పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాల ముహూర్తాలుండే రోజుల్లో వీటి సంఖ్య పెరుగుతోంది. అలాగే మృతుల కుటుంబాలను పరామర్శిస్తున్నారు. బాధితులకు రూ.5వేల నుంచి రూ.20వేల వరకు సాయం అందజేస్తున్నారు. ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారికీ ఆర్థిక సాయమందజేస్తున్నారు. ఆలయాల నిర్మాణాలకు, విగ్రహ ప్రతిష్టాపనలకు రూ.లక్షల్లో విరాళాలు ఇస్తున్నారు. గ్రామ దేవతల పూజలకు, జాతరలకు విధిగా హాజరవుతున్నారు. ప్రధానంగా బి ఆర్ ఎస్, కాంగ్రెస్, పొంగులేటి వర్గం ఒక్కొక్కరు ఒక్కో రూపేనా రెండు, మూడు నెలల కాలంలో ప్రజాసేవకు రూ. లక్షల్లో ఖర్చు చేసినట్లు వినికిడి. అసెంబ్లీ ఎన్నికలే ఎజెండాగా నాయకులు పావులు కదుపుతున్నారు. ఎన్నికలు రాకముందే చేతి చమురు ఇంతగా వదుల్తోందని లోలోన నాయకులు తల పట్టుకుంటున్నా పైకి కన్పించకుండా కవర్ చేస్తున్నారు. ఇలా పోటాపోటీగా రాజకీయ పక్షాల నాయకులు గతంలో సేవ చేయలేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇదిలా ఉంటే మండల కేంద్రాలు, గ్రామాలకు తరచూ ఏదో ఒక పార్టీకి చెందిన నియోజకవర్గ స్థాయి నేత వస్తుండడంతో పార్టీ క్యాడర్‌లో జోష్ వస్తోంది. ప్రజల్లో సైతం ఆయా పార్టీల స్థానిక నాయకులపై అభిమానం పెరుగుతోంది. రాజకీయ ఆధిపత్యం కోసం దేనికైనా రెడీ అన్నట్టుగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో యువజన సంఘాలు



నిర్వహించే వివిధ కార్యక్రమాలకూ ఖర్చు చేస్తున్నారు.

**వ్యూహాత్మకంగా పావులు**

ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు మరోసారి గెలుపునకు ప్రజల్లో పట్టుసాధించే పనిలో బిజీగా ఉన్నారు. నిత్యం మండల నాయకులతో పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రతి గ్రామానికి గడపగడపకు తీసుకెళ్లే విధంగా నాయకులను సన్నద్ధం చేస్తుంటారు.

**యాత్రలతో కాంగ్రెస్లో పెరిగిన జోష్**

మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, గతంలో చేజారిన ఎమ్మెల్యే పదవిని తిరిగి చేజిక్కించుకునే దిశగా గట్టిగానే కృషి చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ క్యాడర్‌లో ఉత్సాహాన్ని నింపేలా పార్టీ ఇచ్చిన ప్రతీ కార్యక్రమాన్ని నిబద్ధతతో నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్‌పై అసంతృప్తిగా ఉన్న వారిని తనకు అనుకూలంగా మలుచుకునే కార్యక్రమాలను నిర్వహిస్తూ, ఎమ్మెల్యే చేయని పనులను ఎత్తిచూపుతూ ఆయన ప్రజల మధ్య గడుపుతున్నారు.

**పట్టు కోసం పొంగులేటి వర్గం**

అశ్వరావుపేట నియోజకవర్గం లో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వర్గం భారీ ఎత్తున ఉండడంతో, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం కోసం తన ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం రాజీనామా చేసి 2014 ఎన్నికల్లో పోటీ చేసిన జారే ఆదినారాయణ కూడా గెలుపుపై దీ మా గా ఉండడం, నియోజకవర్గంలో ఏమి జరుగుతుందో అని ప్రతి ఒక్కరు కూడా ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఇలా ముగ్గురు నేతలు నిత్యం ప్రజల్లో ఉంటూ ఎన్నికల వేడిని రాజేస్తున్నారు. నేతలు చేపడతున్న కార్యక్రమాలను పరిశీలిస్తే ఎన్నికలు ఇప్పుడే వచ్చాయనే వాతావరణం నెలకొంది. అశ్వరావుపేట నాయకుల 'పల్లె బాట'తో క్యాడర్ కళకళలాడుతోంది. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు నేతలు ఏ అవకాశాన్నీ వదల్లం లేదు. ఇక ప్రజా గోస– బీజేపీ భరోసా వంటి కార్యక్రమాలు, మండల, బూత్ స్థాయి మీటింగ్‌లతో బీజేపీ సైతం గతం కంటే కాస్త మెరుగ్గానే కన్పిస్తోంది. అయితే ఆ పార్టీకి నాయకత్వలేమి కొట్టొచ్చినట్టు కన్పిస్తోంది. ఇక బీఎస్పీ, టీడీపీ, సీపీఎం, సీపీఐ పార్టీలు సైతం ఉనికి కోసం అడపాదడపా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. ఏదేమైనా ప్రజాప్రతినిధులు, నేతలు రోజూ ప్రజల్లో తిరుగుతుండడంతో ప్రజా సమస్యలపై అధికారులు కూడా స్పందిస్తూ పరిష్కారానికి చర్యలు తీసుకునే ఆస్కారం ఏర్పడుతోంది.

## కళ్లున్నాయా మీకు..

**మొదటి పేజీ తరువాయి..**

మున్సిపాలిటీ మేయర్ ఛాంబర్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మేయర్ పునుకొల్లు నీరజ, మార్కెట్ కమిటీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, కార్పొరేటర్లు కర్నాటి క్రిష్ణ, కమర్తపు మురళీ మాట్లాడారు. పొంగులేటి కార్యాలయంలో దళారులు అభివృద్ధి పై మాట్లాడటం హాస్యాస్పదం... మంత్రి పువ్వాడ ప్రతి డివిజన్ అభివృద్ధి చేశారని, అందులో మీ డివిజన్ కూడా ఉందనే విషయాన్ని మర్చిపోవద్దన్నారు. వాటి ప్రారంభోత్సవానికి ప్రోటోకాల్ పాటించలేదా..? అని వారు ప్రశ్నించారు. మున్సిపాలిటీ మేయర్ ఛాంబర్ కురుస్తుంది అన్నారు.అందుకేనేమో నిన్న రాత్రే వర్షం వచ్చి ఛాంబర్ మొత్త కురిసింది అంటూ ఎద్దేవా చేశారు. దమ్ముంటే రాండీ కురుస్తున్నట్లు చూపిస్తారా..? అని ప్రశ్నించారు. మా కార్పొరేటర్ లు మితో టచ్ లో ఉన్నారంటూ ప్రచారం చేసుకుంటున్న కొందరు నాయకులకు సవాల్ చేస్తున్నాం. మా కార్పోరేటర్లు ఎవరెవరున్నారో..? వాళ్లను మీరు తీసుకొండి.. మాకు టచ్ లో ఉన్న కార్పోరేటర్లు అతి త్వరలోనే మాలో కలుస్తారు..వాటిని అపగలగండి చూద్దామని సవాల్ చేశారు. మా కార్పొరేటర్ లు కాదు మీ కార్పొరేటర్ లు అందరూ మతో కలిసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రోడ్ లకు ప్యాచ్ వర్క్ లు చేస్తే అభివృద్ధా అన్నరంటా.. దళారులకు కళ్ళు కనిపిస్తున్నాయా లేదా కంటి వెలుగు లో చూపించుకుంటారా..? అని ప్రశ్నించారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయం మొత్తం దళారులకు అడ్డాగా మారిందని ఆరోపించారు. బీఆర్ఎస్ కార్పొరేటర్ లను తమ వర్గంలోకి లాగేందుకు చూస్తే షాక్ కొడుతుంది జాగ్రత్త అని ఎద్దేవా చేశారు. దొడ్డ నగేష్ గాలికి గెలిచాడు ఆరోపించారు. గోళ్ళపాడు ఛానెల్ అభివృద్ధి చేసింది మంత్రి పువ్వాడ కాదా..? అని ప్రశ్నించారు. అజయకుమార్ గురించి మాట్లాడే స్థాయి నీకుందా, నీ స్థాయి కి తగ్గట్టుగా మాట్లాడటం నేర్చుకో లేదా పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాజకీయ నిరుద్యోగ సంఘానికి అధ్యక్షుడని ఆరోపించారు. ఆయన దగ్గర మాట్లాడితే ఇక్కడ వరిగేది ఏమి లేదన్నారు. నీ వర్షం అంతా ఎంత పోటు మగాల్లో నగర ప్రజలందరికీ తెలుసని దుయ్యబట్టారు. శ్రీ టౌన్ ప్రాంతంలో జరిగిన అభివృద్ధి జరిగిందో లేదో శ్రీ టౌన్ ప్రజలదరికి తెలుసని, మేయర్ ప్రతిరోజూ ప్రజల్లోకి వెళ్లి పని చేస్తున్నారని, మీరేప్పుడైనా ప్రజల్లోకి వస్తె తెలుస్తుందన్నారు. అభివృద్ధి విషయంలో బీఆర్ఎస్ ఏనాడూ పక్షపాతం చూపలేదని, అది బీఆర్ఎస్ గొప్పతనమని అన్నారు. మీరు ఇరువురు గెలిచిందే మొదటిసారి అందుకు డివిజన్ ప్రజలకు పని చేసి మళ్ళీ గెలిచేందుకు కృషి చేయండని, ఖమ్మం నగరం ఇతర నగరాలకు ఆదర్శంగా నిలుస్తుంటే నగరం అభివృద్ధి చెందలేదని మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీరు 8 సంవత్సరాల పాటు బీఆర్ఎస్ పార్టీలో కొనసాగి బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించిన ఘనత మీకే దక్కుతుందన్నారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ఒక అజెండా లేదు ఒక పార్టీ అంటూ లేదని, అభివృద్ధి గురించి ఇటీవల గెలిచిన ఇద్దరు కార్పొరేటర్ లు మాట్లాడటం సరికాదన్నారు. తెలంగాణా రాష్ట్రంలో ఏ నియోజకవర్గం అభివృద్ధి చెందినంతగా ఖమ్మం నియోజకవర్గం అభివృద్ధి చెందిందన్నారు. మీకంటూ ఒక నాయకుడు లేడు, ఒక జెండా, పార్టీ లేని మీకెందుకు అయ్యా సమావేశాలంటూ దుయ్యబట్టారు. ముఖ్యమంత్రిని గద్దె దించుతానని వ్యాఖ్యలు చేసే మీరు అస్సలు మీరు ఏ పార్టీ నుండి పోటీ చేస్తారు కనీసం మీరైనా గెలుస్తారో లేదో తెలుసుకోండి సూచించారు. పార్టీకి వెన్నుపోటు పొడిచే మీకు విమర్శించే స్థాయి ఉందా, మీరెందుకు ఇతరులను విమర్శిస్తున్నారని ఆరోపించారు. ప్రజలను అభివృద్ధి పరిచేందుకు మీ అజెండా ఎంటో తెలుసుకోండి ఫస్ట్ అంటూ సూచించారు. అభివృద్ధి ఎంటో ప్రజలు చూశారని, మేము చేసిన అభివృద్ధి మీకు చూపించే అవసరం మాకు లేదన్నారు. మేమంతా పువ్వాడ టీమ్ సీఎం కెసిఆర్ బ్రాండ్ అది గుర్తుంచుకోవాలని తెలిపారు. ప్రజాబలం లేకుండా ఆర్థికంగా బలంగా ఉంటే మీరు ప్రజల మనసులను గెలువలేరని, మా పార్టీ మాకు కన్నతల్లి, దేవాలయం లాంటిది అలాంటి మా పార్టీనీ మేము వీడే ప్రసక్తే లేదన్నారు.

## హాత్ సే హాత్ జోడో "యాత్ర" ఫ్లెక్సీలు ఏర్పాటు

**తిరుమలాయపాలెం, మార్చి 17 (విజయం న్యూస్)**

తిరుమలాయపాలెం మండలంలో కోక్కిరేణి, వేదుల్ల చెరువు, పిండిప్రోలు, కేశవాపురం క్రాస్ రోడ్, దమ్మాయిగూడెం, పాతర్లపాడు, జల్లేపల్లి, తిప్పారెడ్డిగూడెం, హైదర్ సాయిపేట, చంద్రు తండా, సుబ్లేడు క్రాస్ రోడ్, బీరోలు, ఏలువారిగూడెం, బచ్చోడు, జూపెడ, మైనంపల్లి, కాకరవాయి గ్రామాల్లో రాహుల్ గాంధీ కాంగ్రెస్ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు రేణుక చౌదరి రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసాయం మాధవరెడ్డి తో కూడి ఉన్న ఫ్లెక్సీలను విస్తృతంగా ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామసాయం మాధవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలో రాగానే రైతన్నలకు రెండు లక్షల రుణమాఫీ వితంతు వృద్ధాప్య అంగవైకల్యం కలిగివున్న వారందరికీ ఐదు వేల రూపాయలు పెన్షన్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలం తో పాటు ఇల్లు నిర్మాణం చేసుకునేందుకు ఐదు లక్షల రూపాయలు, అనేక సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నీరుడు లాజరస్, కాంగ్రెస్ మండల నాయకులు మేకల సత్యనారాయణ, చల్లా వీరభద్రం, టెంకటి నాగేశ్వరరావు, చామకూరి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అరెస్ట్ అప్రజాస్వామికం

**ములుగు/నూగురు వెంకటాపురం/ మార్చి 17/(విజయం న్యూస్)**

గ్రూప్1 లికేజిని నిరసిస్తూ, పరీక్షను రద్దు చేయాలని బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు భంగం కలిగించి అరెస్టు చేయడం ప్రజాస్వామికమని భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షుడు యాసం సిద్ధార్థ పూలే అన్నారు. ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పూలే మాట్లాడారు. రాజ్యాంగ బద్దంగా చేస్తున్న దీక్షను అడ్డుకొని బలవంతంగా ఇంటికి తరలించడాన్ని తీవ్రంగా ఖండించారు. కోట్ల రూపాయలను దండుకొని 30 లక్షల నిరుద్యోగుల బ్రతుకులతో చెలగాటం ఆడుకున్న వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. పేద వర్గాలకై గర్జిస్తున్న గళాన్ని అణచివేయాలని చూస్తే సహించేది లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బహుజనుల రాజ్యాధికారం కోసం ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో నిరంతరం పోరాటం కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మండల అధ్యక్షుడు తాటి ధనాకర్, యాసం వెంకటేష్, ఆనంద్, అర్జున్, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.




## జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా..

**(ఖమ్మం-విజయం న్యూస్)**

ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో గత రెండు నెలలుగా పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం హాస్పిటల్ వద్ద కాంట్రాక్టు కార్మికులు ధర్నా నిర్వహించారు. సీఐటీయు, ఐఎఫ్టీయు ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో పెద్ద సంఖ్యలో కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో నాయకులు వై విక్రమ్, రామయ్య మాట్లాడుతూ నెలకు ఇచ్చే జీతం చాల తక్కువగా ఇస్తున్నారు అని, ఇచ్చే జీతం కూడా సకాలంలో వేయకుండా కార్మికుల జీవితాలతో కాంట్రాక్టర్ ఆటలు ఆడుతున్నాడు అని ఆరోపించారు. కాంట్రాక్టర్ ఉదాసీనత వ్యవహార శైలి పట్ల ప్రభుత్వ ఆస్పత్రి అధికారులు కూడా నిర్లక్ష్యంగా వున్నారని విమర్శించారు. గత రెండు నెలలుగా పెండింగ్లో వుంచి జీతాలు ఇవ్వకపోతే వారి దైనందిన జీవితాలు ఎలా నడుస్తాయి అని ప్రశ్నించారు. కాంట్రాక్ట్ కార్మికులకు రావాల్సిన ఇతర సదుపాయాలు పట్ల కూడా అధికారులు నిర్లక్ష్యంగా వున్నారని ఆరోపించారు. భవిష్యత్తులో ప్రతి నెలా జీతాలు ఇవ్వకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. వెంటనే జీతాలు ఇస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో కాంపాటి వెంకన్న, శ్రీను, వెంకటరమణ, అంబేద్కర్, సత్యవతి, రాములమ్మ, జగదీష్, గోరి, శ్యామ్, పుల్లయ్య, గణేష్, మీరా, అంజలి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కష్టం క'న్నీళ్ల'పాలు

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

నిండు ఎండాకాలంలో అకాల వర్షం పడింది.. రైతన్నలు అరుగాలం కష్టించి పండించిన పంట క'న్నీటి'పాలైంది... పంట చేతికందే దశలో అకాల వర్షం రైతన్నను నట్టేట ముంచేసింది.. రైతులు పండించిన పంట అకాల వర్షానికి పూర్తిగా తడిపోయింది.. మిర్చి, మొక్కజొన్న, పత్తి పంటలు వర్షార్పణమైయ్యాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే వాతావరణ శాఖ ముందుగానే చెప్పినట్లుగా ఖమ్మంజిల్లాలో భారీ వర్షం కురిసింది. జిల్లా మొత్తంలో 6.10సెంమీటర్ల వర్షం పడింది.. అక్కడక్కడ వడగాళ్ల వాన కురిసింది. అలాగే ఈదురుగాలులతో కూడాన వర్షం, పిడుగులతో, మెరుపులతో ప్రజలను భయాందోళనకు గురిచేసింది. అక్కడక్క పిడుగులు పడి పశువులు, జంతువులు, గొర్రెలు, మేకలు చనిపోయాయి. అలాగే భారీ వర్షం కురిసింది. ముఖ్యంగా ఏన్కూరులో 9.44 సెం.మీటర్ల వర్షం పడింది. అలాగే కామేపల్లి మండలంలో 2.38 సెం.మీటర్లు, రఘునాథపాలెంలో 2.28, ఖమ్మంలో 1.92 సెం.మీటర్లు, తిరుమలాయపాలెంలో1.72, నేలకొండపల్లిలో 1.38, ముదిగొండలో 2.82, చింతకానిలో 4.84, ఖమ్మం అర్బన్ లో 1.86, కొణిజర్లలో 5.82, కల్లూరులో 2.88, పెనుబల్లిలో2.36, తల్లాడలో 4.72, వైరాలో 5.30, బోనకల్లులో 2.84, మధిరలో 3.94 సెం.మీటర్ల వర్షం కురిసింది.

**- అకాలంగా నష్టపోయిన పంటలు**

అకాల వర్షం కురవడంతో రైతులు సాగు చేసిన పంటలు నీటిపాలైయ్యాయి.. మిర్చి పంట చేలల్లో కొంత, కల్లాల్లో కొంత పంట తడిసిపోయింది. వందల ఎకరాల్లో మిర్చి తడిసిపోయినట్లు అధికారులు చెబుతున్నారు.



అలాగే మిర్చి మార్కెట్ యార్డులలో రైతులు తీసుకొచ్చిన మిర్చి బస్తాలు వర్షంకు తడిసిపోయాయి. అలాగే మొక్కజొన్న పంట పూర్తిగా తడిసిపోయింది. కర్రకొచ్చేదశలో నేలరాలిపోయింది. కాపు చేతికొచ్చే దశలో రైతన్న జేబుకు చిల్లుపడింది. దీంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. నష్టపోయి తీవ్రంగా బాధపడుతున్నారు. అయితే నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రతిపక్షపార్టీలు, రైతు సంఘాల నాయకులు ప్రభుత్వం డిమాండ్ చేస్తున్నారు.

### అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి: సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

గత రెండు రోజులుగా గాలి వానలు, అకాల వర్షాలకు, జిల్లాలో వ్యవసాయ పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. మొక్కజొన్న, మిరప, వరి ,మామిడి పంటలు వేసిన రైతులు బాగా నష్టపోయారు. ఆరు గాలం కష్టపడి లక్షల రూపాయల పెట్టుబడి పెట్టి సాగు చేస్తే, పంటలు పండి చేతికి వచ్చే సమయాన కురిసిన అకాల వర్షాల వలన రైతులు కోలుకోని విధంగా నష్టపోయారు. పంటల కోసం తెచ్చిన అప్పులకు రైతులను ఆందోళన కలిగిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన సర్వే చేసి రైతులకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలి. రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు భరోసా కలిగించేలా నష్టపరిహారం పై ప్రకటన చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## అజ్మీర కిషన్ పార్థివ దేహానికి నివాళులర్పించిన మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్

### -ఫోన్లో పరామర్శించిన ఎమ్మెల్యే రాములు నాయక్, టీఎస్ ఇన్కమ్ టాక్స్ కమిషనర్ జీవన్ లాల్

**కారేపల్లి మార్చి17 (విజయం న్యూస్):**



పోలంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు అజ్మీర యుగంధర్ తండ్రి అజ్మీర కిషన్ గురువారం రాత్రి మరణించడంతో శుక్రవారం యుగంధర్ ను ఫోన్లో పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్, తెలంగాణ రాష్ట్ర ఇన్కమ్ టాక్స్ కమిషనర్ లావుడియా జీవన్ లాల్. వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, మండల ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, సర్పంచ్లు గుగులోత్ సక్కు, బానోత్ కుమార్, మండల నాయకులు అజ్మీరా వీరన్న, ఎఎంసీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్, సొసైటీ డైరెక్టర్ మార్సకట్ల రోశయ్య ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు తిప్పరపు నాగేంద్రబాబు, గ్రామశాఖ అధ్యక్షుడు జర్పుల ధోని, స్థానిక నాయకులు తేజ్యా నాయక్, ధారవత్ భద్రు నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ నాయకుడు శివా నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## బాధ్యతలు చేపట్టిన నలుగురు సీఐలు

### - సీపీని కలిసి పుష్పగుచ్చం ఇచ్చిన సీఐలు

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐగా సత్యనారాయణ, ఖమ్మం రూరల్ సీఐగా రాజిరెడ్డి,ఖానాపురం హవేలీసీఐ గా టి.శ్రీహరి,ఖమ్మం సి ఎస్ బి -2 సీఐగా మల్లంపల్లి శ్రీనివాస్ బాధ్యత స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ విష్ణు యస్ వారియర్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మర్యాదగాపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చారు.





# ఖమ్మంలో అయితగాని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బీఎస్పీ ఆందోళన



(ఖమ్మం-విజయం న్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో గ్రూపు 1 పరీక్ష పత్రాల లీకునకు స్పందించి బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హైదరాబాద్ లో ఆమరణ నిరాహారదీక్షకు దిగగా పోలీసులు ఆయన్ను అరెస్టు చేయడానికి నిరసనగా ఖమ్మంలో జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేందర్ సాహు, అసెంబ్లీ ఇన్చార్జి అయితగాని శ్రీనివాస్ గౌడ్ లు ఆధ్వర్యంలో ఆందోళన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా మార్చుతుంటే తెలంగాణ యువతను ఉన్నత శిఖరాలను చేర్చిన ప్రవీణ్ కుమార్ తెలంగాణను మేదావుల తెలంగాణ గా మార్చాలని చేసే ప్రయత్నం నచ్చక ఆయనపై అక్రమ అరెస్టులకు పూనుకోవడం కుట్రపూరిత చర్య అన్నారు. ప్రవీణ్ కుమార్ ని వెంటనే రిలీజ్ చేసి ఆయన డిమాండ్ చేసిన అంశాలపై తక్షణ చర్యలు చేపట్టకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేసి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఇన్చార్జి మేకతొట్టి పుల్లయ్య, మహిళా కన్వీనర్లు బానోతు రజిని, మంజుల, పాలేరు అసెంబ్లీ ఇన్చార్జి బుర్ర ఉపేందర్, పి. విజయ్, వెన్నబోయిన రమేష్, ఖమ్మంలోని వివిధ డివిజన్ల అధ్యక్షులు పెసరమల్లీ రవీందర్, భరత్, పుల్లారావు, వీరేష్, షేక్ సుబానీ, చంద్ర మోహన్, దారెల్లి రమేష్, మట్టే నాగేశ్వరరావు, బాలరాజు, కొమ్ము పూలే, మల్సూర్, చిన్న రామయ్య, శంకర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఆందోళనతో పార్లమెంట్‌లో ప్రతిష్టంభన

- జేపీసీ వేసి, నిజాలు తేల్చాల్సిందే : నామ నాగేశ్వరరావు
- స్పీకర్ వెల్ లోకి దూసుకెళ్లి నినాదాలతో ఆందోళన
- పార్లమెంట్ లో వాయిదాల పర్వం
- గాంధీ విగ్రహం ఎదుట ప్లకార్డులతో నినాదాలు చేస్తూ బీఆర్ఎస్, విపక్ష ఎంపీల ధర్నా




**ఖమ్మం, మార్చి 17(విజయం న్యూస్) :**

అదానీ అంశంపై జేపీసీ వేసి ,నిజాలు తేల్చాల్సిందేనని బీఆర్ఎస్, విపక్ష సభ్యుల మొండి పట్టు పట్టడంతో శుక్రవారం పార్లమెంట్ లో తీవ్ర ప్రతిష్టంభన ఏర్పడింది. దీంతో పార్లమెంట్ సమావేశాలు బీఆర్ఎస్ ఎంపీల ఆందోళనతో సోమవారానికి వాయిదా పడ్డాయి. నామ నాగేశ్వరరావు నాయకత్వం లో బీఆర్ఎస్ ఎంపీలు స్పీకర్ వెల్ లోకి దూసుకెళ్లి ఆందోళన నిర్వహించడంతో సభలో గందరగోళ పరిస్థితి ఏర్పడింది.పార్లమెంట్ వాయిదా అనంతరం విపక్ష ఎంపీల మద్దతుతో బీఆర్ఎస్ ఎంపీలు గాంధీ విగ్రహం ఎదుట పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్లకార్డులతో ధర్నా చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా , మోడీ అలసత్వాన్ని నిరసిస్తూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. మోదీ డౌన్ డౌన్.. ఎల్ఐసీని కాపాడాలి... అదానీ అవకతవకలపై జేపీసీ వేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా కొనసాగించారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ అదానీ అంశంపై జేపీసీ వేసి, పార్లమెంట్ లో చర్చకు అనుమతించేంత వరకు అవిశ్రాంతంగా మా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.అదానీ - హిండెన్ బర్గ్ అంశంపై తక్షణమే సంయుక్త పార్లమెంటరీ కమిటీని వేసి, నిజాలు నిగ్గు తేల్చాలి డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని దుయ్యబట్టారు. ప్రజా ప్రతినిధులమంతా దేశ రాజధానిలో న్యాయం కోసం రోడ్ల మీదకు వచ్చి ఉద్యమిస్తుంటే ప్రధాని మోడీ తనకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండటం దారుణమని నామ అన్నారు. ప్రజా ప్రాముఖ్యత ఉన్న అదానీ అంశంపై చర్చ జరపాలని దేశంలోని మెజార్టీ ప్రజలంతా కోరుకుంటున్నారని అన్నారు.ఎంపీల ఆందోళనల నేపథ్యంలో పార్లమెంట్ సాక్షిగా వాస్తవాలు ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రధాని మోడీకి ఉందన్నారు.ఇప్పటికైనా ప్రధాని మోడీ స్పందించి వాస్తవాలు ప్రజలముందుంచి, ప్రజాభిప్రాయాన్ని గౌరవించాలని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# అకాల వర్షాలతో దెబ్బతిన్న రైతన్నలు

**తల్లాడ మార్చి17 (విజయం న్యూస్)**



తెలంగాణలో గత రెండు రోజులు నుంచి వడగండ్లతో ఈదురుగాలులతో కురుస్తున్న అకాల వర్షాలు వల్ల తల్లాడ మండలంలోని అన్నారుగూడెం మల్లారం పినపాక మంగాపురం తదితర గ్రామాల్లోని పంటలు దెబ్బతిన్నాయి. మొక్కజొన్న పంటలు ఈదురు గాలులకు పడిపోయినాయి, మండల పరిధిలోని సుమారు వందల ఎకరాలలో మొక్కజొన్న సాగు నిర్వహిస్తున్నారు. పంట చేతికొచ్చి తరుణంలో అకాల వర్షాలు వల్ల మొక్కజొన్న, మిరప రైతుల పట్ల శాపంగా మారాయి. ప్రభుత్వ అధికారులు దెబ్బతిన్న తమ పంటలను పరిశీలించి తమకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.



# రఘునాధపాలెం ఎస్ఐ పై చర్యలు తీసుకోవాలి

## - ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్

**ఖమ్మం మార్చి 17(విజయం న్యూస్)**

డాక్టర్ ప్రీతి ఆత్మహత్య సంఘటనపై ఈనెల 13వ తేదీన ఖమ్మం జిల్లా కేంద్రంలో లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్కు మెమొండం ఇవ్వడానికి వెళుతున్న సమయంలో రఘునాధపాలెం ఎస్సై మాచినేని రవి, తిరుమలాయ పాలేం మండల అధ్యక్షుడు భూక్య వీరన్న నో అడ్డుగోటమే కాకుండా అనుచితంగా ప్రవర్తించారని వెంటనే ఆయన పై చర్యలు చేపట్టాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఖమ్మం లోని సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్ఐ రవి తమ సంఘం నాయకుడు వీరన్న కులం పేరుతో దూషించడమే కాకుండా భౌతికంగా దాడికి పాల్పడ్డారని తెలిపారు. ఇటువంటి అనుచిత చర్యలకు పాల్పడిన ఎస్సై పై శాఖ పరమైన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కేవలం వీరన్న పై మాత్రమే కాకుండా ఇతర నాయకులను సైతం అడ్డుకొని వారిని కూడా అసభ్యంగా దుర్భసలాడారని చెప్పారు. లేనిపక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ అంశంపై ఖమ్మం పోలీస్ కమిషనర్, జిల్లా కలెక్టర్ లతో పాటు ఎస్సీ ఎస్టీ కమిషన్కు, మానవ హక్కుల సంఘం కు కూడా ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు. తక్షణమే స్పందించకపోతే దశల వారీగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు . ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు దశరథ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు సతీష్ నాయక్, మహిళ నాయకురాలు ఉపేంద్ర, రమ్య , కోటేష్ నాయక్, వీరన్న నాయక్, రమేష్ నాయక్, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షంతో కుదేలైన మొక్కజొన్న రైతులు,తక్షణమే రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి..

**పంట పొలాలను పరిశీలిస్తున్న మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్.**

**(మధిర/ఖమ్మం-విజయం న్యూస్)**

గురువారం రాత్రి కురిసిన అకాల వర్షానికి మండలంలో సిరిపురం మల్లారం, రొంపిమల్ల.జాలిముడి రామచంద్రపురం. బుచ్చిరెడ్డిపాలెం వంగవీడు వెంకటాపురం కృష్ణాపురం జలుగుమాడు ఆత్కూరు గ్రామాలలో చేతికొచ్చిన మొక్కజొన్న పంట పూర్తిగా నేలపై పడిన పంట పొలాలను పరిశీలించిన మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ . అకాల వర్షాలకు మొక్కజొన్న పంట నష్టపోయిన రైతులను తక్షణమే ప్రభుత్వ ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. రైతులు పత్తి పంట సరిగ్గా పండగ నష్టం జరిగిన సంఘటనలో రైతులు మొక్కజొన్న పంటలు వేసుకోవడం జరిగినది. ఈ పంట కూడా అకాల వర్షం కారణంగా తీవ్ర నష్టం జరిగిందని రైతులు ఆవేదన చెందారు, కనీసం ఒక ఎకరానికి 30 వేల 35 వేల వరకు పెట్టుబడి పెట్టడం జరిగిందని ఈ అకాల వర్షం కారణంగా కనీసం పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని కనుక తక్షణమే ప్రభుత్వం స్పందించి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ తరుపున చేశారు.. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి. మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు సొసైటీ డైరెక్టర్ వనమా పిచ్చయ్య. మాజీ ఎంపీటీసీ ఐలూరి సత్యనారాయణ రెడ్డి. మరియు సిరిపురం, వెంకటాపురం గ్రామ రైతులు కనకపుడి సులేమాన్. మర్రి రాజా. ధరావత్ బాలు. కంటపూడి పున్నయ్య. కంటపూడి రామకృష్ణ. కుతుంబాక శ్రీనివాసరావు. మర్రి సుబ్బారావు. తేజ నాయక్. కనకపుడి లాలయ్య ద్రోనోదు వెంకటాచారి తదిత రైతులు పాల్గొన్నారు



## ఎడతెరిపిలేని వర్షంతో పంటకు నష్టం

### - ఆందోళన చెందుతున్న రైతులు

**ఏన్కూరు, మార్చి 17 (విజయం న్యూస్)**

ఏన్కూరు మండలంలో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్నది. భారీ ఈదురు గాలులతో, ఉరుములు, మెరుపులు, పిడుగుల శబ్దాలతో భారీ వర్షం కురిసింది. అకాల వర్షం మూలంగా మిర్చి, మొక్కజొన్న పంటలకు నష్టం వాటిల్లింది. చాలా చోట్ల మిర్చి తడిసి పోయింది. కల్లాల్లో ఆరబోసిన మిర్చి పై పరదాలు కప్పి ఉంచినప్పటికీ ఈదురు గాలులు వర్షం మూలంగా ఫలితం లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిర్చి చుట్టూ నీళ్లు చేరాయి. మండలంలో ఈ ఏడాది సుమారు 8 ఎకరాల్లో మిర్చి సాగు చేశారు. ఎకరానికి లక్ష రూపాయల వరకు పెట్టుబడులు పెట్టారు. తెగుళ్ల మూలంగా పంట దెబ్బతిని దిగుబడులు తగ్గిపోయాయి. ధర ఆశాజనకంగా ఉన్నప్పటికీ దిగబడులు తగ్గిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉంటే అకాల వర్షం మిర్చి రైతుల్ని మరింత దెబ్బతీసింది ఇక మొక్కజొన్న చాలాచోట్ల నేలకొరిగింది కేసుపల్లి, టిఎల్ పేట, తిమ్మారావుపేట, జన్నారం, బిఆర్ పురం తదితర గ్రామాల్లో మొక్కజొన్న సాగు చేశారు. ఈ గ్రామాల్లో ఈదురు గాలులు మూలంగా మొక్కజొన్న నేలకొరిగింది. ఏన్కూరు వ్యవసాయ మార్కెట్లో మిర్చి బస్తాలు సైతం తడిసిపోయాయి. ప్రభుత్వం స్పందించి పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని రైతులు, రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.



## వర్షం వస్తే ఇంటికే..

### నిధులొచ్చాయి..పను లాగాయి

**ములుగు/నూగురు వెంకటాపురం/ మార్చి 17/(విజయం న్యూస్):**

మండల కేంద్రానికి సమీపంలో గల కమ్మరిగూడెం గ్రామంలోని అంగన్వాడి కేంద్రం శిథిలావస్థకు చేరిన విషయం విధితమే. తెలంగాణ వ్యాప్తంగా పలుచోట్ల భారీ, తేలికపాటి వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలు శుక్రవారానికి వెంకటాపురం చేరుకోగా.. అంగన్వాడికి వెళ్ళిన విద్యార్థులు,ఆయా, ఉపాధ్యాయురాలు భయంతో ఇంటి బాట పట్టారు. గతంలో అంగన్వాడి కేంద్రం అద్వాన స్థితిని లివిజయం దిన పత్రికలి ప్రచురించగా జిల్లా కలెక్టర్ స్పందించి తాత్కాలిక ఆశ్రయం కొరకు 5 లక్షల రూపాయలను కేటాయించినట్లు స్థానిక జడ్పిటిసి సభ్యురాలు పాయం రమణ దినపత్రిక ప్రతినిధికి తెలిపారు. కానీ ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదు. సూర్యాపేట జిల్లా, చివ్వెంల మండల కేంద్రంలోని బీసీ గురుకుల పాఠశాలలో గోడకూలి 5వ తరగతి చదువుతున్న బాలుడు మృతి చెందగా, మరో ఇద్దరు గాయాల బారిన పడ్డారు. ఇలాంటి దారుణమైన సంఘటనలు జరిగితే తప్ప అధికారుల చర్యలు, ప్రజా ప్రతినిధుల స్పందన కానరాదేమో? అంటూ గ్రామస్తులు విమర్శిస్తున్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థుల విద్యపై, వారి యోగ క్షేమాలపై ప్రభుత్వానికి, అధికారులకు నిర్లక్ష్యం ఎందుకనే ప్రశ్నలు లేకపోలేదు. ఇకనైనా నూతన అంగన్వాడి కేంద్రానికి శ్రీకారం చుట్టి, ప్రమాదాలు జరగకుండా చూడాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయటం ఆపాలి

### - మోడీ విధానాలకు వ్యతిరేకంగా జనచైతన్య యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

**(ఖమ్మం-విజయం న్యూస్)**

మోడీ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రవేట్ పరం చేయడం మానుకోవాలి అని సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో జన చైతన్య యాత్ర గోడ పత్రికను స్థానిక పత్తి మార్కెట్ దగ్గర ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సభలో సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం వచ్చాక సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్నాడు ఇప్పుడు ఎనిమిది సంవత్సరాలు అవుతుంది అంటే 16 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉండగా ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలు ఊడగోడుతున్నారు నిరుద్యోగాన్ని పెంచుతూ వస్తున్నారు. అలాగే కార్మిక హక్కులను కాలరాసే చట్టాలను చేస్తా ఉంది కార్మికుల యూనియన్ల దెబ్బతీసే విధంగా యూనియన్ లో పెట్టుకోకుండా సంఘాలు పెట్టుకోకుండా పోరాటాలు చేయకుండా కార్మిక కోడ్ లను రద్దు చేస్తా ఉంది. ఈ దేశంలో మతోన్మాదం సృష్టించి అన్ని రాష్ట్రాల్లో అధికారాలకు రావాలని కుతంత్రాలు చేస్తావుంది బిజెపి పార్టీ ముస్లిం మైనార్టీల మీద దళితుల మీద దాడులు చేస్తా ఉంది వీటన్నింటినీ వ్యతిరేకిస్తూ సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజున మూడు ప్రాంతాల నుండి జనచైతన్యాత్ర ప్రారంభమవుతుంది ఈరోజు వరంగల్ లో మొదలైన జన చైతన్య యాత్ర ఈనెల 23 వ తారీఖున ఖమ్మం గాంధీచౌక్ లో సాయంత్రం నాలుగు గంటలకు బహిరంగ సభ జరుగుతుంది ఈ బహిరంగ సభకు పార్టీ కార్యకర్తలు పార్టీ సానుభూతిపరులు కార్మిక వర్గం ప్రజలు



అత్యధికంగా పాల్గొని ఈ సభను జయప్రదం చేయవలసిందిగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు 35వ డివిజన్ కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, షేక్ సైదులు, షేక్ హిమామ్, రంగు హనుమంత చారి, కార్మిక సంఘ నాయకులు హెచ్ పేరయ్య, తాళ్లూరి రామకృష్ణ, రాజేష్, లకావత్ బాలు, తడికమళ్ళ రమేష్, బాదావత్ బద్రు, పంది స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల నిరసనలతో ఐదో రోజు కూడా అట్టుడికిన పార్లమెంట్

### - అదానీ వ్యవహారంపై జేపీసీకి ప్రతిపక్షాల డిమాండ్

### - అధికార పక్షం మొండివైఖరితో సమావేశాలను బహిష్కరించిన బీఆర్ఎస్, డీఎంకే ఎంపీలు

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

"మోదానీ" వ్యవహారంపై జేపీసీ వేయాలంటూ రాజ్యసభ సభ్యులు రవిచంద్ర,యుపీఎ ఛైర్ పర్సన్ సోనియా గాంధీ, కాంగ్రెస్ ఎంపీలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ తదితరులతో కలిసి పట్టుబట్టారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆప్తమిత్రుడు అదానీ పాల్పడిన ఆర్థిక నేరాలపై సమగ్ర విచారణకు గాను జేపీసీ వేయాలంటూ ప్రతిపక్షాలు పట్టుబట్టడంతో ఐదో రోజు కూడా పార్లమెంటు అట్టుడికింది. శుక్రవారం ఉదయం సమావేశాలు ప్రారంభం కాగానే బీఆర్ఎస్, డీఎంకే తదితర పక్షాలు అదానీ వ్యవహారంపై చర్చ జరగాల్సిందేనంటూ పెద్ద పెట్టున నినాదాలిస్తూ పట్టుబట్టాయి. అధికార పక్షం అందుకు ససేమిరా అనడంతో ఉభయ సభలలోని ప్రతిపక్షాలు సమావేశాలను బహిష్కరించి పార్లమెంటు ఆవరణలోని గాంధీ విగ్రహం




చేరి ఆందోళనకు దిగాయి. ప్రధాని మోడీ అండదండలతోనే అదానీ తీవ్ర ఆర్థిక నేరాలకు ఒడిగట్టారని, అందుకే ఆయన వ్యవహారాలపై జేపీసీ వేయకుండా వెనుకేసుకు వస్తున్నారని ప్రతిపక్ష ఎంపీలు మండిపడ్డారు. మోడీ-అదానీల స్నేహాన్ని గుర్తు చేస్తూ "మోదానీ"అనే ప్లకార్డులను ప్రదర్శించారు. "వేయాలి వేయాలి వెంటనే జేపీసీ వేయాలి","స్వస్తి పలకాలి స్వస్తిపలకాలి సీబీఐ,ఈడీ,ఐటీల దుర్వినియోగానికి వెంటనే స్వస్తిపలకాలి"అంటూ ఎంపీలు నేలపై బైటాయించి పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, యుపీఎ ఛైర్ పర్సన్ సోనియా గాంధీ, కాంగ్రెస్ ఎంపీలు మల్లికార్జున ఖర్గే,రాహూల్ గాంధీ, చిదంబరం,బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కే.కేశవరావు,లోకసభలో బీఆర్ఎస్ పక్ష నాయకులు నామా నాగేశ్వరరావు, సహచర ఎంపీలు జోగినపల్లి సంతోష్ కుమార్, దీవకొండ దామోదర్ రావు,కే.ఆర్.సురేష్ రెడ్డి,బీ.బీ.పాటిల్, కొత్త ప్రభాకర్ రెడ్డి,బడుగుల లింగయ్య యాదవ్, బోర్లకుంట వెంకటేష్ నేతకాని,పీ.రాములు తదితరులతో కలిసి పాల్గొన్నారు.

# మండల పంచాయతీ అభివృద్ధికి ప్రణాళిక

**తల్లాడ మార్చి17 (విజయం న్యూస్)**

తల్లాడ మండల అభివృద్ధి నిమిత్తం ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు అధ్యక్షతన మండలస్థాయి సమావేశం అన్ని విభాగాల అధికారుల సమక్షంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 2023-2024 వార్షికానికి సంబంధించి యాక్షన్ ప్లాన్ తయారు చేశారు. సమావేశాన్ని ఉద్దేశించి ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్క మండల స్థాయి అధికారి యాక్షన్ ప్లాన్ ను సమర్థవంతంగా నిర్వర్తించేందుకు కృషి చేయాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్రారెడ్డి ఎంపీఓ కొండపల్లి శ్రీదేవి, పంచాయతీరాజ్ ఏఈ అశోక్,ఐకెపి అసిస్టెంట్ ప్రోగ్రాం మేనేజర్ శ్రీనివాస్,ఈజీఎస్ అడిషనల్ ప్రోగ్రాంఆఫీసర్ కోటయ్య,సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షులు శీలం కోటిరెడ్డి, ఎంపీటీసీల సంఘం మండల ఉపాధ్యక్షులు ఆదూరి వెంకటేశ్వర్లు,ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## మతోన్మాదం కార్పొరేట్ విధానాలపై ప్రజాపోరాటాలు

### వాల్‌పోస్టర్లను విడుదల చేసిన నాయకులు

**కారేపల్లి మార్చి17 (విజయం న్యూస్):**

దేశంలో బీజేపీ ప్రభుత్వ అనుసరిస్తున్న మతోన్మాదం, కార్పొరేట్ విధానాలపై సీపీఐ(ఎం) ప్రజాపోరాటాలకు జన చ్కెతన్య యాత్ర నాంధి పలుకనుందని సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం కారేపల్లిలో జన చ్కెతన్య యాత్రపై ప్రచారం నిర్వహించారు. ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీకి కార్పొరేట్ మిత్రుల లాభాలే తప్ప దేశ ప్రజల బాగోగులు పట్టించుకోవటం లేదన్నారు. ధరలు పెరిగి ప్రజల జీవనం అతలాకుతలం అవుతున్నా ఏమాత్రం చింతించక పోగా సమర్థించుకోవటం చూస్తుంటే ఈ ప్రభుత్వం ఎవరికోసం పని చేస్తుందో అర్థం అవుతుందన్నారు. ఎన్నడు లేనంతగా గ్యాస్, పెట్రోలియం ధరలు పెంచారన్నారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తు అన్నింటిని తన గుప్పెట్లో పెట్టుకోవటానికి నిరంకుశ పెత్తనానికి బీజేపీ ఉబలాటపడుతుందన్నారు. రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించే విధానం అవలవర్చుకోవాలని లేకుంటే మూల్యం చెల్లించుకోవల్సి వస్తుందని హెచ్చరించారు. బీజేపీ విధానాలు దేశానికి ఎంతో నష్టమో వివరిస్తూ జనచ్కెతన్య యాత్ర సాగుతుందన్నారు. ఈసందర్భంగా జనచ్కెతన్య యాత్ర వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, సీఐటీయు నాయకులు ముక్కా సీతారాములు, కేలోత్ రవి, బోళ్ల కోమరయ్యా, ఆదెర్ల గౌతమ్, పాలిక తిరపయ్యా, ఆదెర్ల శ్రీను,సక్రు తదితరులు పాల్గొన్నారు.

## వంద శాతం గర్భిణీ స్త్రీల నమోదులు చేపట్టాలి

### సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

**ఖమ్మం, మార్చి 17(విజయంన్యూస్):**

వంద శాతం గర్భిణీ స్త్రీల నమోదులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో స్త్రీ-శిశు సంక్షేమ, వైద్య ఆరోగ్య శాఖల సంయుక్త సమన్వయ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ప్రతి గర్భిణీ నమోదులు జరగాలని, వైద్య, ఆరోగ్య, స్త్రీ-శిశు సంక్షేమ శాఖల మధ్య సమన్వయం ఉండాలని, నమోదైన వివరాలు ఇరు శాఖలు సరిచూసుకోవాలని అన్నారు. గర్భిణీ స్త్రీల వైద్య పరీక్షలు సమయానుసారం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. హిమోగ్లోబిన్ 8 శాతం కంటే తక్కువ ఉన్న గర్భిణీల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఐరన్, ఫోలిక్ మాత్రలు అందిస్తూ, పోషకాహారం తీసుకొనేలా అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ప్రతినెలా హిమోగ్లోబిన్ పరీక్షలు చేపట్టి, రక్తహీనత ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వయసుకు తగ్గ బరువులేని పిల్లలను గుర్తించి, తగుచర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. జిల్లాలో తీవ్రమైన పోషకాహారలోపం, మాధ్యమిక పోషకాహారలోపం ఉన్న పిల్లలకు తగిన వైద్య సహాయం అందించి, వారిని ఆరోగ్యవంతులుగా మార్చాలన్నారు. ఇరు శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, జిల్లా సంక్షేమ అధికారిణి సంధ్యారాణి, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ అధికారులు, సిడిపివో లు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నిక పట్ల బీజేపీ సంబరాలు

**- ఖమ్మంలో టపాసులు కాల్చి స్వీట్లు పంచిన బీజేపీ నేత**

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

భారతీయ జనతా పార్టీ ఎంఎల్సీ అభ్యర్థి ఏవీఎన్ రెడ్డి విజయం సాధించడం పట్ల భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుండి గట్టయ్య సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ, ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల ఎన్నికలలో బిజెపి అభ్యర్థి ఏవీఎన్ రెడ్డి గెలుపు తెలంగాణ ప్రజల యొక్క గెలుపు అని తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ గెలవడం ఖాయమని, బీఆర్ఎస్ పార్టీ పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీరు పట్ల ఉద్యోగులు ఉపాధ్యాయులు తెలంగాణ రాష్ట్ర ప్రజలు కార్మికులు రైతులు అందరూ విసుగు చెంది ఉన్నారని ఎప్పుడు ఎన్నికలు జరిగినా భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని, టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన హామీల దృష్టిని మరల్చేందుకే టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీ అయిందని పార్టీ పేరు మార్చుకున్నంత



మాత్రాన ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఇచ్చిన హామీలు, లక్ష రూపాయల లోపు రుణమాఫీ, దళితులకు మూడెకరాల ప్రభుత్వ భూమి, అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇల్లు, ఇలా అనేక హామీలను ప్రజలు మర్చిపోరని,. ఇది చాలదన్నట్టు కరెంటు చార్జీలు పెంచి పేద ప్రజల నడ్డి విరిచిన ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ప్రభుత్వమని అన్నారు. 317 జీవో పేరుతో ఉపాధ్యాయులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేధింపులకు గురి చేసినప్పుడు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ టీచర్లకు మద్దతుగా దీక్ష చేస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు దుర్మార్గంగా ఒక పార్లమెంట్ సభ్యుడు అని కూడా చూడకుండా బండి సంజయ్ కుమార్ ని అరెస్టు చేసి జైలుకు పంపిన విషయం ఉపాధ్యాయ సంఘాలు మర్చిపోలేదని, బీఆర్ఎస్ పార్టీ నీ రాబోయే రోజుల్లో గద్దె దించి భారతీయ జనతా పార్టీని గెలిపించే వరకు ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలు నిద్రపోమని ఇచ్చిన హామీని ఈరోజు నిలబెట్టుకున్నారని దీనికి భారతీయ జనతా పార్టీ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు గంటాల విద్యాసాగర్, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్యామ్ రాథోడ్, రుద్ర ప్రదీప్, నున్న రవికుమార్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సుధాకర్, బోయినపల్లి చంద్రశేఖర్, జిల్లా కోశాధికారి డోకుపర్తి రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి విజయ రెడ్డి, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు అనంత ఉపేందర్ గౌడ్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దొడ్డ అరుణ, మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు పాషా, ఖమ్మం అర్బన్ టౌన్ అధ్యక్షులు కుమిలి శ్రీనివాసరావు, ఖమ్మం వన్ టౌన్ అధ్యక్షులు పిల్లలమర్రి వెంకట్, ఖమ్మం టూ టౌన్ అధ్యక్షులు తాజ్ నూత్ భద్రం, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అనిత, టౌన్ ప్రధాన కార్యదర్శి లో డీకొండ శ్యామ్, అంకతి పాపారావు, శాసనాల సాయిరాం, వల్లాల రమేష్ తదితరులు పాల్గొన్నారు



## ఎమ్మెల్సీ ఎన్నిక తెలంగాణలో బీజేపీ గెలుపుకు మలుపు

**(ఖమ్మం-విజయం న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్సీ గెలుపు రాబోయే సాదాహరణ ఎన్నికల్లో విజయానికి మలుపు అని బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చ అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ పాలమూరు రంగారెడ్డి ఉమ్మడి జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి బిజెపి అభ్యర్థి ఏవి ఎన్ రెడ్డి గెలుపు తెలంగాణ ప్రజల గెలుపుగా భావిస్తున్నామని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్ లో ఏవిఎన్ రెడ్డి విజయాన్ని పురస్కరించుకొని బిజెపి కార్యకర్తలతో కలిసి విజయోత్సవంలో పాల్గొన్న శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో విద్యాధికులు మేధావులు బిజెపి తెలంగాణలో ప్రత్యామ్నాయంగా అధికారంలోకి రావాలని ఆకాంక్షిస్తున్నట్టుగా ఈ విజయం ద్వారా నిరూపితమైందని అన్నారు. నీళ్లు నిధులు నియామకాల పేరిట ఈ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసి నియంతృత్వ నిరంకుశ కుటుంబ పాలన సాగిస్తున్న నేపథ్యంలో బిజెపిని అధికారంలోకి తీసుకురావాలని చెప్పి ప్రజలు భావిస్తున్నారన్నారు. ప్రజల అండ తో ముందుకు వెళుతున్న బిజెపిని ఆశీర్వదించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం కార్యకర్తలతో కలిసి బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తక్కెళ్ళపల్లి నరేంద్రరావు పాలేరు బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్ రెడ్డి బిజెపి జిల్లా అధికార ప్రతినిధి నూకల రామ్మోహన్ రెడ్డి బిజెపి మండల అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్ బజ్జూర్ మల్లారెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనంత ఉపేందర్ గౌడ్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి పృథ్వి బీజేవైఎం జిల్లా నాయకులు లక్ష్మారెడ్డి బిజెపి జిల్లా సీనియర్ నాయకులు వీరెల్లి లక్ష్మయ్య కన్నీటి కోటయ్య కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు చీమలదారి విశ్వనాథం మండల ప్రధాన కార్యదర్శి లంకపల్లి సాగర్ కొమరబత్తిని వెంకన్న రాసాల రవి మండల నాయకులు బాపు నూక రామయ్య వీగినాటి రాంబాబు సురేష్ వీరభద్రం ఉపేందర్ రెడ్డి మధు వల్లాల రమేష్ ఇతరులు పాల్గొన్నారు

## జిల్లాలో మాతృ మరణాలను నివారించాలి

### - సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

**(ఖమ్మం-విజయం న్యూస్)**

జిల్లాలో మాతృ మరణాలను నివారించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో మాతృ మరణాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రసవ సమయంలో వివిధ కారణాలతో మరణిస్తున్న గర్భవతులను, సరైన సమయంలో మెరుగైన వైద్యం అందించి సంరక్షించాలన్నారు. జిల్లాలో ఏప్రిల్, 2022 నుండి నేటి వరకు 11 మాతృమరణాలు సంభవించినట్లు, ఇందులో 7 మరణాలు ప్రసవ సంబంధ కారణాలు ఉండగా, మిగతా 4 మరణాలు ఇతర కారణాలతో జరిగినట్లు ఆయన తెలిపారు. సమీక్షలో మరణాల కారణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యాధికారులు, మరణించిన వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారులు ఎప్పటికప్పుడు తగిన సూచనలు, సలహాలు చేస్తూ,సరైన సమయంలో వైద్యం అందిస్తూ, తీసుకోవాల్సిన పోషకాహారం పై గర్భవతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రసవానంతరం 45 రోజులు ప్రతి కేసును పర్యవేక్షణ చేయాలన్నారు. తల్లిపాలు సరిగా రాని వారికి, మాతృ మరణాలు జరిగిన శిశువులకు తల్లి పాలు బ్యాంకు నుండి తల్లిపాలు పొందేలా అవగాహన కల్పించాలన్నారు. ఇడిడి కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. ఏఎన్సి పరీక్షలు జరిగేలా చూడాలన్నారు. సీరియస్ కేసుల విషయంలో వైద్యాధికారులు అప్రమత్తంగా ఉంటూ, అందుబాటులో ఉండాలన్నారు. కేటాయించిన విధుల సక్రమంగా చేపట్టని వైద్యాధికారి నుండి వివరణ కు ఆదేశించాలని, ఏఎన్ఎం, ఆశా లపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరరావు , జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, గైనకాలజీ హెచ్ఓడి కృప ఉషశ్రీ, మమత వైద్య కళాశాల గైనకాలజీ హెచ్ఓడి డా. విజయశ్రీ, ఫోగ్సి బాధ్యులు డా. రెహానా బేగం, ప్రాజెక్ట్ అధికారులు, వైద్యాధికారులు, ఏఎన్ఎం, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపితో దేశానికి ప్రమాదం

**- ప్రశ్నాపత్రం లీకేజీ వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి.**

**- పార్టీ బలోపేతానికి ప్రత్యేక కార్యాచరణ**

**- సీపిఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో కూనంనేని**

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్):**

మతోన్మాద బిజెపితో పెను ప్రమాదం పొంచి ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. దేశంలో మతం, కులం పేర విభజన తీసుకుని రావడమే గాక దేశ సంపదను అంబానీ, అదానీలకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తుందని ఆయన ఆరోపించారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఖమ్మంజిల్లా కార్యవర్గ సమావేశం శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగింది. సిద్దినేని కర్ణకుమార్ అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు గడచిన ఏ ప్రధాన మంత్రి చేయనివిధంగా మోడీ అనైతిక చర్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. సిబిఐ,ఈడి లాంటి స్వతంత్ర దర్యాప్తు సంస్థలను మోడీ బిజెపి అనుబంధ సంస్థలుగా మార్చారని తనకు గిట్టని వ్యక్తులను, రాజకీయ శత్రువులనుఇబ్బందులు పెట్టేందుకు ఉపయోగిస్తున్నారని ఆయన అన్నారు.




చివరకు ఎన్నికల సంఘాన్ని, న్యాయ వ్యవస్థను తన గుప్పెట్లో పెట్టుకునేందుకు బిజెపి యత్నిస్తుందన్నారు. దేశంలో కర్మాగారాల స్థాపనకు ప్రభుత్వ రంగ సంస్థల వృద్ధికి అనేక దశాబ్దాలు పట్టిందని కానీ మోడీ ఎనిమిదేళ్ల కాలంలోనే వాటిని తెగనమ్మారని సాంబశివరావు ఆరోపించారు. ప్రశ్నించే గొంతును నొక్కడమే మోడీ ఎజెండా అని ఆ క్రమంలోనే విపక్షాలు, మీడియా, ఇతర సంస్థలను కూడా ఇబ్బందులు పెడుతున్నారని ఆయన తెలిపారు. బిజెపిని ఈ దేశం నుంచి పారద్రోలితే తప్ప దేశ ప్రజాస్వామ్యానికి మనుగడ లేదని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో కొన్ని వ్యక్తులు, శక్తులు యువత జీవితంతో చెలగాటమాడుతున్నాయని ఆయన తెలిపారు. ప్రశ్నా పత్రాలు లీకేజీకి సంబంధించి దోషులను కఠినంగా శిక్షించడంతో పాటు భవిష్యత్తులో ఇటువంటి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ బలాన్ని ప్రతిభింభించే రీతిలో కార్యాచరణ చేపడతామన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకుపోవడంతో పాటు ప్రజా చైతన్యానికి పార్టీ తొలి ప్రాధాన్యతనిస్తుందన్నారు. పార్టీ ప్రాబల్యం ఉన్న చోట మరింత బలపడడంతో పాటు నూతన ప్రాంతాలకు పార్టీ కార్యక్రమాలను తీసుకు వెళ్లేందుకు తొలి ప్రాధాన్యతనిస్తామని కూనంనేని తెలిపారు. ఏప్రిల్ 14 నుంచి దేశ్క బచావో- బిజెపి హఠావో అనే కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టగా జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి హఠాన్మరణం.. ఆగిపోయిన కూతురు వివాహం

**కూసుమంచిలో గుండెపోటుతో హెల్త్ ఉద్యోగి హఠాన్మరణం**

**(కూసుమంచి-విజయంన్యూస్)**

వివాహం జరగబోయే నివాసంలో విషాదం నెలకొంది.. కూతురి పెళ్లి ఏర్పాట్లలో నిమగ్నమైన తండ్రి గుండెపోటుతో హఠాన్మరణ చెందడంతో ఉన్నట్లుగా పెళ్లి మండపంలో విషాదం నెలకొంది. ఈ సంఘటన కూసుమంచి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే కూసుమంచి మండలంలోని కూసుమంచి గ్రామానికి చెందిన అర్జున్ గుండెపోటుతో ఉదయం దుర్మరణం చెందారు. రెవిన్యూ శాఖలో వీఆర్వోగా కూసుమంచి



మండలంలో పనిచేసిన ఆయన వీఆర్వో వ్యవస్థను తెలంగాణ ప్రభుత్వం రద్దు చేయడంతో అయన ఇటీవల వైద్య ఆరోగ్య శాఖకు బదిలీ అయ్యారు. కాగా శుక్రవారం తెల్లవారు జామున ఒక్కసారిగా గుండెపోటుకు గురయి హఠాన్మరణం చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఆయనకు భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. ఈనెల 18న ఏకైక కుమార్తె వివాహం కార్యక్రమం ఉంది. కాగా 17న వివాహ ప్రతానం జరగాల్సి ఉండగా ఆ ఏర్పాట్లలో నిమ్నమైయ్యారు. బందువులందరు వచ్చారు. ఒక వైపు వివాహ ప్రతాన హాడాహుడి జరుగుతోంది. ఇంతలో అర్జున్ కిందపడిపోవడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు ప్రయత్నం చేశారు. కాగా ఆయన గుండెపోటుతో చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## పునర్జన్మను ప్రసాదించిన చావా "శివరామకృష్ణ" కు ధన్యవాదాలు "రిపోర్టర్ ప్రవీణ్ కుమార్"



**తిరుమలాయపాలెం, మార్చి 17 (విజయం న్యూస్)**

తిరుమలాయపాలెం మండల కేంద్రంలో మార్చి 2న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన సూర్య రిపోర్టర్ ప్రవీణ్ కుమార్ అయిన నాకు తలకు తీవ్ర గాయమై చావు అంచుల వరకు వెళ్లి న నన్ను ఖమ్మంలోని కిమ్స్ ఆస్పత్రిలో చేర్పించగా కిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ చావ శివరామకృష్ణ అర్ధరాత్రి సమయంలో వైద్యులతో మాట్లాడి అప్పటికప్పుడు లక్షల రూపాయల ఖర్చుతో కూడుకున్న సర్జరీని పైసా చెల్లించకుండా ఉచితంగా వైద్యం చేయించారు నాకు మరో జన్మనిచ్చారు నన్ను బ్రతికించిన చావా శివరామకృష్ణ కు పాదాభివందనం నేను నా కుటుంబం జీవితాంతం చావా శివరామకృష్ణకు కిమ్స్ వైద్య బృందానికి రుణపడి ఉంటాను అని తెలియజేశాడు నేను మంచి ఆరోగ్యంగా కోలుకోవాలని నాకోసం కృషిచేసి సహకరించిన మిత్రులందరికీ కృతజ్ఞతలు అని తెలిపారు.

## మేము మంచి చేశామని నమ్మితే దీవించండి

**- జి ఓ. నెం 58.59. పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర,**

**- సత్తుపల్లి మున్సిపాలిటీకి ఇప్పటి కి దాదాపు 100 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం**

**- సత్తుపల్లి పట్టణ పరిధి ద్వారకాపురి కాలనీ, హనుమాన్ నగర్ లో రెండు పల్లె దవాఖానాలు త్వరలో నిర్మిస్తాం**

**- తర్వలో సత్తుపల్లి పట్టణంలో మినీ ఆడిటోరియం, జేవియర్ పార్కు ఆధునీకరణ**



**సత్తుపల్లి మార్చి 17 (విజయం న్యూస్) :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం మంచి చేస్తుందని నమ్మితేనే ప్రభుత్వాన్ని దీవించండి అని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు, సత్తుపల్లి పట్టణ పరిధిలోని స్థానిక మాధురి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన జీవో నెంబర్ 58,59, ఇండ్ల క్రమబద్ధీకరణలో భాగంగా ఈ జీవోలో ఆన్లైన్ చేసుకున్న లబ్ధిదారులకు ఎల్లపట్టాలని పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధుల సిఫార్సు మేరకు రాష్ట్ర ప్రభుత్వం 58 59 జీవోలు ఆన్లైన్ అప్లై చేసుకోవడానికి మరికొంత వెసులుబాటు కలిగించిందని, 120 గజాలు ఉంటే 58 కింద అప్లై చేసుకుని ఉచితంగా పట్టా పొందాలన్నారు,125 కంటే ఎక్కువ ఉంటే 59 కింద రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన రేటు ప్రకారం రిజిస్ట్రేషన్ చార్జీలు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా ఈ సందర్భంగా ఆయన కోరారు, గతంలో క్రమబద్ధీకరణకు 2013 కంటే ముందున్నవారిని క్రమబద్ధీకరించే వారిని ఇప్పుడు 2020 కొనుగోలు చేసిన వారు కూడా స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ నందు అప్లికేషన్ ఇచ్చి క్రమబద్ధీకరించుకోవచ్చని తెలిపారు, సత్తుపల్లి పట్టణంలో త్వరలో ఆడిటోరియం నిర్మాణం పనులు చేపడుతామని, జేవిఆర్ పార్కులు ఆధునికరించి పట్టణ ప్రజల అవసరాలు మేరకు కృషి చేస్తామన్నారు, రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి సహకారంతో నిరుద్యోగ యువతను దృష్టిలో ఉంచుకొని అత్యాధునిక లైబ్రరీ నిర్మించడం జరుగుతుందన్నారు, తోపాటు పట్టణంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం కొనసాగుతుందని, పట్టణంలో 35 కోట్ల రూపాయలు సిసి రోడ్లు సైడ్ డ్రైనేజీ నిర్మాణం పనులు టెండర్లను పిలిచి పనులు ప్రారంభించామని, మరో 30 కోట్ల రూపాయలు టెండర్లు దశలో ఉన్నాయని అవి కూడా త్వరలోనే పనులు చేపడతామని, ఇంత పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అభివృద్ధి కోసం వేల కోట్ల రూపాయల ఖర్చు చేస్తుందని, 14 రకాల పింఛన్లతోపాటు, కెసిఆర్ కిట్టు, రైతు బీమా ,రైతు బంధు, అనేక సంక్షేమ కార్యక్రమాలు అందిస్తుందన్నారు, మేము రాష్ట్ర ప్రభుత్వం మంచి చేస్తున్నామని నమ్మకం మీకు కలిగితే తప్పకుండా దీవించండి అని ఈ సందర్భంగా ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డీవో సూర్యనారాయణ, స్థానిక ఎమ్మార్వో వై శ్రీనివాసరావు, ఎంపీడీవో సుభాషిని, కమిషనర్ సుజాత, పట్టణ ఆర్ ఐ జాన్మియా, ఆర్డీవో నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసం పూడి మహేష్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, జడ్పిటిసి సభ్యులు రామారావు, ఎంపీపీ దొడ్డ హైమావతి శంకర్రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మోనార్క రఫీ, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మల్లూరు అంకం రాజు, పలువురు వార్డు కౌన్సిలర్లు చాంద్ బాషా, అద్దంకి అనిల్, తడికమల్ల ప్రకాశరావు, మందపాటి పద్మజ్యోతి, కంటే నాగలక్ష్మి, పలువురు బీఆర్ఎస్ నాయకులు , పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు..



## రాయల చిత్రపటానికి నివాళు లర్పించిన "న్యూడెమోక్రసీ"

**తిరుమలాయపాలెం, మార్చ్ 17 (విజయం న్యూస్)**

తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో శుక్రవారం రాయల నాగేశ్వరరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఝాన్సీ, జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ రాయల చిత్రపటానికి పూలమాలతో నివాళు లర్పిస్తూ వారి అనుభవాలను వారి కుటుంబ సభ్యులతో పంచుకుంటూ కుటుంబ సభ్యులకి సానుభూతిని తెలియజేసారు. కుటుంబం మొత్తం విప్లవ వారసత్వాన్ని పునికి పుచ్చుకొని విప్లవ కేంద్రంగా నిర్మాణం చేసుకొని ఊరినే తన కుటుంబం అనుకొని జీవించినటువంటి మహోన్నతమైనటువంటి వ్యక్తి నాగేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి గౌర్రెపాటి రమేష్, నాయకులు బ్రహ్మాచారి, రమణబోయిన శ్రీను, పట్టాభి, రామకృష్ణ తదితరులు వారి చిత్రపటానికి నివాళులర్పించారు.